క్లుప్తంగా

నేడు గాంధీ గుడిలో ప్రత్యేక కార్యక్రమాలు

చిట్యాల : గాంధీ జయంతి సందర్భంగా మండలంలోని పెద్దకాపర్తి గ్రామ పరిధిలో గల గాంధీ గుడిలో సోమవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించేందుకు గుడి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. గుడిలో ప్రత్యేక పూజలు, ర్యాలీలు నిర్వహించనున్నారు. అన్నదాన కార్యక్రమం సైతం ఏర్పాటు చేశారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

నార్కట్‌పల్లి : ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ మండల నూతన కమిటీని ఆదివారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బోడ వెంకన్న, బెల్లి దశరథ, బట్టపోతుల అజయ్‌కుమార్, మండల అధ్యక్షుడిగా యాదగిరి, ఉపాధ్యక్షులుగా దబ్బేటి కనకారావు, బత్తిని కవి, ప్రధాన కార్యదర్శిగా పగడాల రఘు, సహాయ కార్యదర్శులుగా సత్తిరెడ్డి, రంగయ్య, కోశాధికారిగా కొప్పు అంజన్‌కుమార్, ప్రచార కార్యదర్శిగా దార వెంకన్న, ఆర్గనైజర్‌గా పోగుల వీరబాబు, జీడిమెట్ల చంద్రశేఖర్‌లను ఎన్నుకున్నారు.

చిట్యాల : ప్రైవేటు ఎలక్ట్రికల్స్ వర్కర్స్ యూనియన్ మండల నూతన కార్యవర్గాన్ని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాసులు, మండల గౌరవాధ్యక్షుడు బెల్లి యాదయ్య, రాష్ట్ర సలహాదారులు ఖమ్మంపాటి నర్సింహ ఆధ్వర్యంలో ఆదివారం చిట్యాలలో ఎన్నుకున్నారు. యూనియన్ మండల అధ్యక్షుడిగా బరాల యాదగిరి, గౌరవ సలహాదారులుగా తాడూరి చంద్రం, దామనూరి కృష్ణయ్య, ఉపాధ్యక్షులుగా కడారి వెంకన్న, నీలకంఠం లింగస్వామి, కోశాధికారిగా ఎస్‌కె.గౌస్ పాషా, ప్రధాన కార్యదర్శిగా ఉయ్యాల శివ, సహాయ కార్యదర్శులుగా మహేష్, రాహుల్, కోసనం శేఖర్, ప్రచార కార్యదర్శిగా ఉండ్రాతి నాగరాజు, కార్యవర్గ సభ్యులుగా మహేష్, ఐత రాజు సురేష్, అశోక్‌లు ఎన్నికయ్యారు.

అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవం

నల్లగొండ రూరల్ : వృద్ధుల పట్ల బాధ్యతగా మెలిగేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎంజీయూ అధ్యాపకులు సైదులు, ఆనంద్, హరికిషన్ అన్నారు. ఆదివారం ఎంజీయూలో నిర్వహించిన అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవంలో వారు పాల్గొని మాట్లాడారు.

నేడు నిరసన ర్యాలీ

మునుగోడు : నియోజకవర్గ కేంద్రమైన మునుగోడును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయకుండా చండూరును ఏర్పాటు చేయడంపై ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల, సంఘాల నాయకులతో కలిసి సోమవారం నిరసన ర్యాలీ చేపట్టనున్నట్లు భారతీయ ప్రజాపార్టీ జాతీయ అధ్యక్షుడు మాదగోని వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీసీ రోడ్లకు శంకుస్థాపన

నల్లగొండ రూరల్ : మండల పరిధిలోని జి చెన్నారం గ్రామంలో ఎస్‌డీఎఫ్ రూ.20 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు ఆ గ్రామ సర్పంచ్ ఉప్పునూతల వెంకన్న యాదవ్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రేమలత, శేఖర్, వెంకటమ్మ, అశోక్, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

4న రాష్ట్రవ్యాప్త నిరసన

నల్లగొండ టౌన్ : రాష్ట్ర విద్యుత్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 4న హైదరాబాద్ మింట్ కంపౌండ్ వద్ద తలపెట్టిన రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమంలో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సంఘం రాష్ట్ర సెక్రటరీ జనరల్ మేడి రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక స్ఫూర్తి భవన్‌లో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు పురం ఆనంద్, ఎం.రవీందర్, కె.రవీందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

శాలిగౌరారం : మండలంలోని ఎన్‌జి కొత్తపల్లి గ్రామానికి సంకటి లింగయ్య రోజువారీ మాదిరిగా తన పశువులను గ్రామ సమీపంలోని బీడుభూమిలో మేపుతుండగా ఓ ఆవు మేత మేసుకుంటూ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్దకు వెళ్లి విద్యుదాఘాతానికి గురై మృతి చెందింది. మృతిచెందిన ఆవు విలువ రూ.50 వేలకు పైగా ఉంటుందని రైతు తెలిపాడు.

రైతుల శ్రమదానం

శాలిగౌరారం : శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు వచ్చే ప్రధాన రాచకాల్వలో రామన్నపేట మండలం తుర్కపల్లి వద్ద రైతులు ఆదివారం శ్రమదానం చేశారు. నీటిపారుదలశాఖ ఏఈ రాములు, మండలంలోని రామగిరికి చెందిన టీటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చామల వెంకటరమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ కోమటిరెడ్డిని కలిసిన నాయకులు

చిట్యాల : నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశంతోపాటు చిట్యాల మండలానికి చెందిన పలువురు నాయకులు హైదరాబాద్‌లో ఆదివారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ విజయానికి పార్టీ కార్యకర్తలు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, మాజీ ఎంపీటీసీ ఎద్దులపురి కృష్ణ, మండల నాయకులు ఆవుల యాదయ్య, ఏర్పుల పరమేష్, దేశపాక రాజేష్, నూతి సైదులు, కోసనం అశోక్, జిట్ట భిక్షం, మెట్టు మనోహర్, ప్రవీణ్ పాల్గొన్నారు.

రోగులతో ఆస్పత్రి కిటకిట..

- నకిరేకల్ దవాఖానాలో రోజురోజుకూ పెరుగుతున్న ఓపీ నమోదు
- మెరుగైన వైద్య సేవలు అందిస్తున్న వైద్యులు



నకిరేకల్ ప్రాంతీయ వైద్యశాల



వైద్యశాలలో ఓపీ కోసం బారులుదీరిన రోగులు

నకిరేకల్ : విషజ్వరాలు, కళ్ల కలక వ్యాధులతో ప్రజలు సతమతమవుతున్నారు. రెండు మాసాల నుంచి ప్రజలు విషజ్వరాలతో ఆస్పత్రి బాట పడుతుండడంతో నకిరేకల్ వైద్యశాల రోగులతో కిటకిటలాడుతోంది. 30 పడకల నుంచి 100 పడకల స్థాయికి పెరిగిన నకిరేకల్‌లోని ప్రాంతీయ వైద్యశాలలో రోజురోజుకూ రోగుల సంఖ్య పెరుగుతోంది. ఈ వైద్యశాల స్థాయి పెరగడంతో డాక్టర్లు, సిబ్బంది సంఖ్య కూడా పెరిగింది. దీంతో నకిరేకల్ మండలంతోపాటు, చుట్టుపక్కల ఉన్న కేతేపల్లి, కట్టంగూరు, తిప్పర్తి మండలాల నుంచి ప్రజలు నకిరేకల్ వైద్యశాలకు వస్తున్నారు. ప్రస్తుతం ఈ వైద్యశాలలో డాక్టర్లు 15 మంది, స్టాఫ్ నర్సులు 23 మంది, పారా మెడికల్ సిబ్బంది 17, ఆరోగ్యశ్రీ సిబ్బంది ముగ్గురు, ఔట్ సోర్సింగ్ సిబ్బంది 10 మంది, పారిశుద్ధ్య సిబ్బంది 17 మంది, ఇతర సిబ్బంది మరో 11 మంది చొప్పున మొత్తం 93 మంది పని చేస్తున్నారు.

పెరుగుతున్న ఓపీ నమోదు

నకిరేకల్ వైద్యశాలలో రోజురోజుకూ ఓపీ నమోదు సంఖ్య పెరుగుతోంది. గతంలో ప్రతిరోజు 200 నుంచి 250 నమోదయ్యేది. ప్రస్తుతం 350 నుంచి 450 వరకు నమోదు అవుతోంది. నకిరేకల్ పట్టణంలో ప్రైవేట్ ఆస్పత్రులు ఎక్కువగా ఉన్నప్పటికీ ఇక్కడ 100 పడకల వైద్య సేవలు అందుబాటులోకి రావడంతో ఓపీ నమోదు పెరిగింది. వర్షాకాలం కావడంతో అటు పారిశుద్ధ్య సమస్య, దోమలతో ప్రజలు వివిధ రకాల వ్యాధుల బారిన పడుతున్నారు. ప్రస్తుతం జ్వరాలు, కళ్ల కలక, వాంతులు, విరేచనాలు తదితర సమస్యలతో ఆస్పత్రిలో చేరుతూ చికిత్స తీసుకుని వెళ్తున్నారు. నకిరేకల్ ఆస్పత్రికి బీపీ, షుగర్ ఇతర వ్యాధుల బారిన పడిన వారు కూడా అధికంగా వస్తున్నారు. గత ఆగస్టు మాసంలో 200 మంది సెప్టెంబర్ మాసంలో 350 మంది జ్వరాల బారినపడి చికిత్స పొందారు. 600 మంది వరకు కళ్ల కలక వ్యాధి బారినపడినట్లు రికార్డుల్లో నమోదు అయ్యింది. ఇక ఓపీ ఆగస్టు మొత్తంలో 5200 నమోదు కాగా, సెప్టెంబర్ నెలలో 6500 వరకు నమోదు అయినట్లు ఆస్పత్రి రికార్డులు చెబుతున్నాయి. సిజేరియన్‌లు కూడా ప్రతి నెలా 20 నుంచి 25 వరకు చేస్తున్నారు. ఇక సాధారణ కాన్పులు నెలకు 8 నుంచి 10 వరకు నమోదు అవుతున్నాయి. నకిరేకల్‌లోని 100 పడకల ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందుతుండడంతో ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లే వారి సంఖ్య తగ్గిందని చెప్పొచ్చు.

మెరుగైన సేవలు అందిస్తున్నాం



నకిరేకల్ వైద్యశాలలో ప్రస్తుతం 100 పడకల వైద్యసేవలు అందిస్తున్నాం. సాధ్యమైనంత వరకు రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యం చేస్తున్నాం. మందుల కొరత ఏమీ లేదు. అవసరమైన మందులు అందుబాటులో లేకపోతే బయట నుంచి మేమే తెప్పించి ఇస్తున్నాం. గత రెండు మాసాల నుంచి జ్వరాలు, కళ్ల కలక బారినపడిన వారు ఎక్కువగా నమోదు అయ్యారు.

–డాక్టర్ హేమలత, సూపరింటెండెంట్

బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి

కనగల్ : బీజేపీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషిచేయాలని ప్రవాస్ యోజన కనగల్ మండల ఇన్‌చార్జ్ మెండే అనిల్‌కుమార్ అన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు పులకరం భిక్షమయ్య ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన మండల ప్రవాస్ యోజన కార్యక్రమానికి అనిల్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో కనగల్ శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ బైరగోని అశోక్ గౌడ్, మండల ఉపాధ్యక్షులు నీలకంఠం వెంకన్న సింగం నాగరాజు, కట్లకుంట సాయికుమార్, వజ్జా శ్రీను, నాగబాబు, కాడింగ్ ముత్యం, భిక్షమాచారి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రామగిరి(నల్లగొండ) : తిప్పర్తి మండలం తానేదారిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త భీమనబోయిన సైదమ్మ మరణించడంతో బాధిత కుటుంబానికి భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా ఆదివారం రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, తిప్పర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జూకూరి రమేష్, పాదూరి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ కొండ్ర హరికృష్ణ, సైదులు, కారే శ్రీరాములు, కారే జానయ్య, బసవ శ్రీను, జెరిపోతుల సైదులు తదితరులు పాల్గొన్నారు.

కనగల్ : నల్లగొండ మండలంలోని చెన్నుగూడెం గ్రామంలో మర్రి మల్లయ్య, మర్రి లింగమ్మ మృతి చెందడంతో ఒక్కో కుటుంబానికి రూ.20 వేల చొప్పున భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పంపిన ఆర్థిక సహాయాన్ని నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య ఆదివారం అందజేశారు. వారి వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

గుండెపోటుతో దివ్యాంగుడు మృతి

చిట్యాల : పట్టణంలోని బస్‌స్టేషన్‌లో ఓ ప్రయాణికుడు ఆదివారం గుండెపోటుతో మృతి చెందినట్లు చిట్యాల ఎస్‌ఐ రవి తెలిపారు. ఎస్‌ఐ తెలిపిన వివరాల ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం వెలువర్తి గ్రామంలో నివాసం ఉంటున్న దివ్యాంగుడు మాదాసు జూలియన్(63) తన స్వగ్రామం కేతేపల్లి గ్రామానికి వెళ్లేందుకుగాను బయలుదేరి మార్గమధ్యలో చిట్యాల బస్‌స్టేషన్‌లో దిగాడు. బస్‌స్టేషన్‌లో బాత్‌రూంలోకి వెళ్లిన జూలియన్‌కు అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. గుర్తించిన ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి అల్లుడు పసల ఆరోగ్యయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఉచిత వైద్యశిబిరం

చండూరు : ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కొత్తపాటి సతీష్ అన్నారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో చండూరు లయన్స్ క్లబ్, రివర్ నిమ్స్ నల్లగొండ వారి సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రివర్ నిమ్స్ డాక్టర్లు రవీందర్ రెడ్డి, పాల్వాయి వెంకట్‌రెడ్డి, రాజేష్‌రెడ్డి, గౌతమ్ రెడ్డి, పవన్ తేజ్, రాఘవేంద్రరెడ్డి, కీర్తి, లయన్స్ క్లబ్ సభ్యులు సంగు జానయ్య, ఏనుగు వెంకట్‌రెడ్డి, కొత్త అంజిబాబు, మందడి శంకర్‌రెడ్డి, గంజి యాదగిరి, చిలుకూరి శ్రీనివాసులు, లవకుమార్, జగదీశ్వర్, అన్నెపర్తి యాదగిరి పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



చిట్యాల : చెత్తను సేకరిస్తున్న మున్సిపల్ పాలకవర్గ సభ్యులు, అధికారులు

చిట్యాల : పరిసరాలను ప్రతిఒక్కరూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చినవెంకట్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా చిట్యాల మున్సిపాలిటీలో ఆదివారం నిర్వహించిన ఏక్ తారీఖ్ ఏక్ గంటా శ్రమదానం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా స్థానిక బస్‌స్టేషన్ ఆవరణలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను, పిచ్చి మొక్కలను తొలగించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మెండె సైదులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : చెర్వుగట్టు గ్రామంలో కామినేని వైద్య కళాశాల విద్యార్థులు ఆదివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్ల బాలకృష్ణ, కామినేని వైద్య కళాశాల హెచ్‌ఓడీ పి.సుధీర్‌బాబు పాల్గొని మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు రాకుండా ఉంటాయన్నారు. కామినేని వైద్య కళాశాల ప్రొఫెసర్ ఆర్ బాలరాజు, శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రధాన అర్చకుడు రామలింగేశ్వర శర్మ, ఉప సర్పంచ్ దోనాల శంకర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్, వార్డు సభ్యులు జ్ఞానేశ్వర్‌చారి, కోక శోభ సంజీవ, శివ, ఓంప్రకాష్, నగేష్, గోపాల్ పాల్గొన్నారు.

చండూరు : మున్సిపాలిటీ కేంద్రాన్ని చెత్తరహిత పట్టణంగా నిర్మించుకునేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని చండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న పిలుపునిచ్చారు. ఆదివారం చండూరు మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మున్సిపల్ కమిషనర్ ఎండీ. ఖాజామొయిజుద్దిన్, కౌన్సిలర్లు కోడి వెంకన్న, కొన్రెడ్డి యాదయ్య, చిలుకూరి రాధికశ్రీనివాస్, తోకల వెంకన్న, గుంటి వెంకటేశం పాల్గొన్నారు.

రాతపూర్వక హామీ వచ్చేవరకు సమ్మె



నల్లగొండ టౌన్ : సమ్మె చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

నల్లగొండ టౌన్ : మంత్రుల సమక్షంలో జరిగిన చర్చల హామీలను రాతపూర్వకంగా ఇచ్చేంత వరకు అంగన్‌వాడీల సమ్మె కొనసాగుతుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక సీడీపీఓ కార్యాలయ వద్ద 21వ రోజు అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి పాల్గొని మాట్లాడుతూ మంత్రుల సమక్షంలో అంగన్‌వాడీ ఉద్యోగ సంఘాల జేఏసీ నాయకుల చర్చలు జరిగాయన్నారు. ఆ హామీలను రాత పూర్వకంగా ఇచ్చేంత వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండీ సలీం, దండెంపల్లి సత్తయ్య, పోలె సత్యనారాయణ, కె.విజయలక్ష్మి, ప్రమీల, సరిత, సునంద, కళ్యాణి, పార్వతి, జ్యోతి, మణిరూప, రత్నమాల, భారతి, సముద్రమ్మ, విజయ పాల్గొన్నారు.

చండూరు : మంత్రుల నుంచి రాత పూర్వకంగా హామీ వచ్చేవరకు అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె విరమించేది లేదని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. జెర్రిపోతుల ధనుంజయగౌడ్, బొమ్మరగోని కిరణ్, కేదారి, నాగమణి, సత్తమ్మ, తారక, మునిషా, రాజేశ్వరి, పార్వతమ్మ, భాగ్యమ్మ, సుజన, అనంతలక్ష్మి, వెంకటమ్మ, మంగ, కలమ్మ, ఉషారాణి, జగదీశ్వరి, సునీత, అండాలు, సుగుణమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

పొర్లు దండాలతో అంగన్‌వాడీల నిరసన

మర్రిగూడ : మండల కేంద్రలలో అంగన్‌వాడీ సిబ్బంది చేపట్టిన సమ్మె ఆదివారం 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు పొర్లు దండాలు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది కాకులవరం రంజిత, బొబ్బలి శోభారాణి, చిట్యాల సువర్ణ, రాపోలు విజయశ్రీ, సిల్వేరు లక్ష్మీ, విఘ్నేశ్వరి, రమావత్ సుగుణ, అనంత లక్ష్మీ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు , అధ్యాపకులు

నల్లగొండ టౌన్ : పట్టణంలోని గీతా విజ్ఞాన ఉన్నత పాఠశాలలో చదివిన 1994–95, 1998–99 బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు పలకరించుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయుడు ప్రభాకర్‌రెడ్డి, పురుషోత్తమాచార్యులు, ఆంజనేయులు, మిట్టపల్లి రాజేందర్, చైతన్య, క్షీరసాగర్, సృజన, రంజిత్, కిశోర్, కవిత, సంతోషిని, చంద్రశేఖర్, గౌతమ్, దయాకర్, ప్రశాంత్, చందు పాల్గొన్నారు.



గడియారం సెంటర్ వద్ద మంత్రి కేటీఆర్ ఆవిష్కరించనున్నఅభివృద్ధి పనుల శిలాఫలకాలు



నల్లగొండలో ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ యార్డు



ఎన్‌జీ కళాశాల వద్ద వీధి వ్యాపారుల కోసం ఏర్పాటు చేసిన దుకాణాలు



ప్రారంభానికి సిద్ధంగా ఉన్న కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం

' పునరాలోచన చేయాలి'

నల్లగొండ : సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ నల్లగొండ బీఆర్‌ఎస్ అభ్యర్థి బీఫామ్ విషయంలో పునరాలోచన చేయాలని బీఆర్‌ఎస్ నాయకుడు పిల్లి రామరాజు యాదవ్ కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని తన క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ప్రజల్లో సానుభూతి కోల్పోయారని అన్నారు. నియోజకవర్గంలోని జెడ్పీటీసీలను, ఎంపీటీసీలను, వార్డు సభ్యులను పట్టించుకోవడం లేదన్నారు. బీఫామ్ ఇవ్వకున్నా ప్రజల ఆశీస్సులతో ఎన్నికల బరిలో ఉంటానని చెప్పారు. ఈ సందర్భంగా కనగల్ మండలం బోయినపల్లి ఎంపీటీసీ సరస్వతి సుధాకర్‌రెడ్డితోపాటు వార్డు అధ్యక్షుడు బొడ్డు స్వామి, జక్కుల సత్తయ్య, నాగిళ్ల యాదయ్య, మత్యాల మధు, పిల్లి కోటేష్, కుమార్, పరమేష్, కరుణాకర్‌రెడ్డి, ఎం.నరేష్, లింగస్వామి తోపాటు మరికొందరు బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి రామరాజుకు మద్దతిస్తున్నట్లు ప్రకటించారు.

నల్లగొండలో బీఆర్‌ఎస్ గెలుపు ఖాయం



కనగల్ : పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

కనగల్ : నల్లగొండ నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు ఖాయమని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం కనగల్ మండల పరిధిలోని జి యడవల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై పార్టీలో స్వచ్ఛందంగా చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కరీంపాష, పీఏసీఎస్ చైర్మన్లు వంగాల సహదేవరెడ్డి, దోటి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు యాదయ్య, సర్పంచ్ పులకరం యాదమ్మమారయ్య, ఎంపీటీసీ కర్నాటి పద్మజగత్, కానుగు భూపతి, పంతంగి శేఖర్ పాల్గొన్నారు. పార్టీలో చేరిన వారిలో కొర్వి మహేష్, బాషిపాక నరేందర్, సైదులు, ప్రవీణ్, శివ, సాయి, ముత్తమ్మ, కృష్ణయ్య, రవి, దేవేందర్, లింగయ్య తదితరులున్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

నల్లగొండ : విద్యార్థులు క్రీడల్లో రాణించాలని నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక మేకల అభినవ్ స్టేడియంలో 14–17 సంవత్సరాల బాలల వాలీబాల్ ఖోఖో పోటీలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. డీఈఓ భిక్షపతి మాట్లాడుతూ ఖోఖో క్రీడల్లో ఎంపికైన బాలబాలికలు ఈ నెల 3న యాదాద్రి భువనగిరి జిల్లాలో జరిగే ఉమ్మడి నల్లగొండ జిల్లా స్కూల్ గేమ్స్ టోర్నమెంట్‌లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పంకజ్ యాదవ్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి వాసుదేవరావు, దేవరకొండ డివిజన్ కార్యదర్శి నరసింహారావు, నల్లగొండ డివిజన్ కార్యదర్శి శ్రీనివాస్, నర్సిరెడ్డి రవీందర్ వ్యాయామ ఉపాధ్యాయులు బ్రహ్మయ్య వెంకట్‌రెడ్డి నాగరాజు కవిత యాదయ్య సత్యనారాయణ మురళి, పాల్, అలీం, పరమేష్, విజయ్, సైదయ్య, సావిత్రి, రంగా పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



చిట్యాల : వెలిమినేడులో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి

కట్టంగూర్ : గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం మండలంలోని పందనపల్లి ఈదులూరు, నల్లకుంటబోలు, నారెగూడెం గ్రామాల్లో రూ.35 లక్షలతో రోడ్ల పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జెల్లా ముత్తిలింగయ్య, జెడ్పీటీసీ తరాల బలరాములు, పీఏసీఎస్ చైర్మన్ నూక సైదులు, సర్పంచ్‌లు కురిమిల్ల పూలమ్మ, పొన్నబోయిన లింగమ్మ శ్రీను, ఎంపీటీసీలు బీరెల్లి రాజ్యలక్ష్మి ప్రసాద్, తవిడబోయిన భవాని, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు ఊట్కూరు ఏడుకొండలు, గాజుల బుచ్చయ్య, చిట్యాల రాజిరెడ్డి, ముప్పిడి యాదయ్య, పులిగిల్ల వెంకన్న, మాగి సైదులు, చిత్ర శంకర్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలి

అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో మూడోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు పార్టీ శ్రేణులు చిత్తశుద్ధిలో కృషి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యను మరోసారి గెలిపించాలని కోరుతూ బీఆర్‌ఎస్‌వీ మండల కార్యదర్శి గోలి శివప్రసాద్ ఆధ్వర్యంలో ముద్రించిన వాల్ పోస్టర్‌లను ఆదివారం కట్టంగూర్‌లో ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. అయిటిపాముల ఎంపీటీసీ బెల్లి లక్ష్మి, బీఆర్‌ఎస్వీ నాయకులు కొండ గణేశ్, చెవుగోని సాయి కళ్యాణ్, వెంకట్‌రెడ్డి, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా సంక్షేమ పథకాల అమలు

చిట్యాల : రాష్ట్రంలో మరోసారి బీఆర్‌ఎస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సంక్షేమ పథకాలన్నీ పకడ్బందీగా అమలవుతాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో వెలిమినేడు నుంచి ఇంద్రపాలనగరం వరకు రూ.9 కోట్ల నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు, యాదవ సంఘం, ముదిరాజ్ వృత్తిదారుల సంఘ భవనాల ఏర్పాటుకు ఆదివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామ పంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీశ్‌రెడ్డి సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల సమయంలో కొంతమంది రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం గ్రామాల్లో తగాదాలు పెడతారని వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, వారిని ఎన్నికల్లో ఓడించాలని కోరారు. ఇరవై ఐదు లక్షల రూపాయలతో గ్రామంలో నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మిస్తామని ఎమ్మెల్యే చిరుమర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునిత, ఏఎంసీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, వైస్ ఎంపీపీ మర్ల అలివేలు, ఎంపీటీసీ దేశబోయిన స్వరూప, ఉప సర్పంచ్ మహంకాళి మచ్చేందర్, ఏఎంసీ డైరెక్టర్ చింతకింది వెంకటేశం, పీఏసీఎస్ చైర్మన్ బైకాని నాగరాజు, బీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు అర్రూరి శ్రీశైలం, బొంతల రామకృష్ణారెడ్డి, గుంటోజు యాదగిరి పాల్గొన్నారు.

కళ్లకు గంతలతో ఆశా వర్కర్ల నిరసన



నాంపల్లి : సమ్మెలో పాల్గొన్న ఆశా కార్యకర్తలు

నాంపల్లి : ఆశా కార్యకర్తలకు శ్రమకు తగిన ఫలితం అందించాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశా కార్యకర్తలు చేస్తున్న సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ల సంఘం మండల అధ్యక్షురాలు రమావత్ కవిత, ఉపాధ్యక్షురాలు ఎదుళ్ల కవిత, దేపావత్ సునిత, కొరే లలిత, యాదమ్మ, శోభ, అలివేలు, రాధిక, శంకరమ్మ, ధనమ్మ ఉన్నారు.

మర్రిగూడ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆశా కార్యకర్తలు మర్రిగూడలో చేపట్టిన సమ్మె ఆదివారం 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆశాలు కళ్లకు కట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు మట్టం భాగ్యమ్మ, జంపాల వసంత, ఏర్పుల సంధ్య, బీమనపల్లి అరుణ, పద్మ, సుజాత, అనిత, ధనమ్మ, కౌసల్య, సునీత, మంజుల, కలమ్మ, సైదాబేగం తదితరులు పాల్గొన్నారు.

స్వామినాథన్ మృతి దేశానికి తీరని లోటు



నల్లగొండ టౌన్ : స్వామినాథన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి

నల్లగొండ టౌన్ : భారత హరిత విప్లవ సారథి వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ మృతి దేశానికి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా పార్టీ కార్యాలయంలో స్వామినాథన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ వ్యవసాయ రంగాన్ని ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బండా శ్రీశైలం, పాలడుగు నాగార్జున, సీహెచ్.లక్ష్మీనారాయణ, పి.నర్సిరెడ్డి, గంజి మురళీధర్, దండెంపల్లి సత్తయ్య, రాజశేఖర్ రెడ్డి, వెంకటేశం, సైదులు పాల్గొన్నారు.

చండూరు : రైతుల అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు బండ శ్రీశైలం అన్నారు. ఆదివారం చండూరు మండల కేంద్రంలో రైతు సంఘం, సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో స్వామినాథన్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బండ శ్రీశైలం మాట్లాడుతూ దేశంలో స్వామినాథన్ కమిటీ నివేదిక ఆధారంగా వ్యవసాయ, రైతు సమస్యలకు శాస్త్రీయ పరిష్కారాలు లభించాయన్నారు. సీపీఎం, మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, బొమ్మరగొని కిరణ్, అంగన్‌వాడీ సిబ్బంది కేదారి, సత్తమ్మ, నాగమణి, తారక, సునీత అనంతలక్ష్మి, జ్యోతి, జగదీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

'నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్‌ను బతికించా'

నకిరేకల్ : నాలుగున్నరేళ్లుగా నకిరేకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బతికించిన తనకు గుర్తింపు రాకపోవడం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని కాంగ్రెస్ నేత దైద రవీందర్ అన్నారు. ఆదివారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మొదటి నుంచి పనిచేసిన వారిని కాదని అధిష్టానం సర్వేల పేరుతో వ్యవహరించడం సరైంది కాదన్నారు. తనకు టికెట్ కేటాయించకపోయినా అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తానని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు గార్లపాటి రవీందర్‌రెడ్డి, యూసఫ్, నక్షత్, తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న దీక్షలు

మునుగోడు : మండలంలోని కిష్టాపురం గ్రామంలోని ఫార్మా కంపెనీ నిర్మాణ పనులు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ గ్రామస్తులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఆదివారం 164వ రోజు కొనసాగింది. ఫార్మా వ్యతిరేక కమిటీ కన్వీనర్ భీమనపల్లి సైదులు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

యోగా పోటీలకు ఎంపిక

చిట్యాల : చిన్నకాపర్తి సౌమ్య విద్యామందిర్ విద్యార్థులు రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపికైనట్లు ఆ స్కూల్ ప్రిన్సిపాల్ బొడిగె విజయ్‌కుమార్, పీఈటీ రుద్రారపు మల్లేష్ ఆదివారం తెలిపారు. అండర్ 8–10 బాలుర విభాగంలో చిలివేరు శ్రీరాం, మెట్టు యశ్వంత్, అండర్ 10–12 బాలికల విభాగంలో మెట్టు వర్షిత, బాలుర విభాగంలో కొండ విశ్వసాయి, రుద్రారపు శివసాయి, బొమ్మగాని హేమంత్, అండర్ 12–14 బాలికల విభాగంలో కొండ అఖిల, బాలుర విభాగంలో మెట్టు మణికుమార్, ఆవుల వంశీలు జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

'రెవెన్యూ డివిజన్ చేయాలి'

నాంపల్లి : నాంపల్లిని రెవెన్యూ డివిజన్ చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష నేతలు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో చేస్తున్న రిలే దీక్షలు ఆదివారం 18వ రోజుకు చేరాయి. సీపీఎం మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, పన్నాల మల్లయ్య, కొరే సాయిరాం, సుదర్శనాచారి, ఖాదర్‌పాషా, వెంకట్‌రెడ్డి, సైదులు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.